HICON SERIES

CLASS 2 TERM-1

# తెలుగు భారతి

## LESSON 2






CLICK HERE TO ACTIVATE

**LESSON**

# 2. అభినయ గేయాలు

## భేష్...భేష్



పొద్దున మనమూ లేవాలి
పళ్ళను బాగా తోమాలి
చక్కగ స్నానం చేయాలి
ఉతికిన బట్టలు కట్టాలి
తలను నున్నగ దువ్వాలి
చక చక బడికి వెళ్ళాలి
గురువుకు దండం పెట్టాలి
బడిలో చక్కగ చదవాలి
అందరూ భేష్ అని పొగడాలి.



## చిన్ని చిన్ని బొమ్మ

చిన్ని చిన్ని బొమ్మ చిత్రమైన బొమ్మ
అమ్మ నాకు కొని ఇచ్చిన అందమైన బొమ్మ
నావలెనే కళ్ళు, నావలెనే ముక్కు
కళ్ళకు కాటుక, తలలో పూలు
కీ ఇచ్చి వదిలిన బిర బిరమని నడచు
అందమైన బొమ్మ ఆటలాడు బొమ్మ
చిన్ని చిన్ని బొమ్మ చిత్రమైన బొమ్మ
అమ్మ నాకు కొని ఇచ్చిన అందమైన బొమ్మ

## చెమ్మ చెక్క



చెమ్మ చెక్క – చేరడేసి మొగ్గ

అట్లు పొయ్యంగ – ఆరగించంగ

ముత్యాలచెమ్మచెక్క – ముగ్గులేయంగ

రత్నాలచెమ్మచెక్క – రంగులెయ్యంగ

పగడాల చెమ్మచెక్క – పందిరెయ్యంగ

పందింట్లో మా బావ – పెళ్లి చెయ్యంగ

చూచి వద్దాం రండి – సుబ్బారాయుడి పెండ్లి

మా వాళ్లింట్లో పెండ్లి – మళ్ళీ వద్దాం రండి.



## సాధన

ఇదిగో ఇదిగో చిటికెన వ్రేలు

ప్రక్కన ఉన్నది ఉంగరపు వ్రేలు

మధ్యన ఉన్నది ధాన్యపు వ్రేలు

చూపుచున్నది చూపుడు వ్రేలు

బొద్దుగ ఉన్నది బొటన వ్రేలు

ఇవి అయిదు ఇవి అయిదు

అన్నియు కలిపి పదియగును

పదిలముగా మము దీవించుటకై

పది వందనములు పంతులు గారికి

**సూచన : పై గేయాలను విద్యార్థులచేత అభినయముతో లయబద్ధముగా పాడించాలి.**